క్లుప్తంగా

ఉత్తమ ఫ్యామిలీ రెస్టారెంట్‌గా హోటల్ అశోకా




ఉత్తమ ఫ్యామిలీ రెస్టారెంట్ అవార్డును అందుకుంటున్న చంద్రాకర్‌రెడ్డి

హన్మకొండ చౌరస్తా : ఉత్తమ ఫ్యామిలీ రెస్టారెంట్–2025 సంవత్సరానికి గానూ హనుమకొండలోని ప్రముఖ హోటల్ అశోకా ఎంపికైంది. శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, సినీ దర్శకుడు అనిల్ రావుడి చేతుల మీదుగా హోటల్ అశోకా చైర్మన్ కుందూరు చంద్రాకర్‌రెడ్డి అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో సినీ దర్శకుడు వీవీ వినాయక్, సంగీత దర్శకుడు తమన్, సినీ నటులు పాల్గొన్నారు.

రేపు కాకతీయ కళా మహోత్సవం

నయీంనగర్ : చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో శనివారం ఉదయం 10 నుంచి కాకతీయ కళా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు, ఫిల్మ్ డైరెక్టర్ డి.లక్ష్మీనర్సింహారావు తెలిపారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకతీయ కళా అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. సమావేశంలో వెంకట్, ఆలేటి శ్యాం, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రేపు అబుదాబీలో పేరిణినాట్య ప్రదర్శన



రంజిత్ (ఫైల్)

హన్మకొండ కల్చరల్ : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ అబుదాబి ఆధ్వర్యంలో యూఏఈ దేశంలోని అబుదాబిలో నిర్వహిస్తున్న 11వ తెలంగాణ ఆవిర్భావ వార్షికోత్సవాల్లో పేరిణి నాట్యాన్ని ప్రదర్శించనున్నారు. ఆదివారం ఉదయం అబుదాబీలోని ఏంబసీ ఆఫ్ ఇండియా ఆడిటోరియంలో జరుగనున్న కార్యక్రమంలో వరంగల్‌కు చెందిన పేరిణి నాట్యచార్యులు గజ్జెల రంజిత్ పాల్గొని పేరిణి నాట్యాన్ని ప్రదర్శించనున్నారు.

బ్యాగు అప్పగింత

కాజీపేట : స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఆటోలో మరచిపోయిన విలువైన వస్తువులతో కూడిన బ్యాగును బాధితుడికి ఎస్సై శివకృష్ణ అప్పగించారు. కాజీపేట చౌరస్తాలో ఆటో ఎక్కిన ప్రయాణికుడు ఆర్‌ఈసీ నాన్యతండా ప్రాంతంలో ఆటో దిగిపోయాడు. కొద్దిసేపటి తర్వాత ఆటోలో బ్యాగును గుర్తించిన డ్రైవర్ దార సూరి వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి బ్యాగును అప్పగించాడు. బ్యాగులో ఉన్న అడ్రస్ ఆధారంగా బాధితుడిని గుర్తించి సీఐకి అప్పగించారు. ఆటోడ్రైవర్ సూరిని ఎస్సై అభినందించారు. కార్యక్రమంలో ఏఎస్సై శ్యాం, సుదర్శన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

3 నుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

విద్యారణ్యపురి: పదో తరగతి పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తారు. హనుమకొండ జిల్లాలో 483 మంది పరీక్షలు రాయనున్నారు. వీరి కోసం మూడు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ హైస్కూల్, బస్టాండ్ సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కుమార్‌పల్లిలోని పెట్రోల్ పంపు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లు ఎస్‌ఎస్‌సీ బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈమేరకు శుక్రవారం మూడు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లతో డీఈఓ వాసంతి సమావేశం నిర్వహించి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

'మెడికవర్'లో అరుదైన ఓఆర్‌ఐఎఫ్ శస్త్రచికిత్స

కాజీపేట అర్బన్ : హంటర్‌రోడ్డులోని మెడికవర్ హాస్పిటల్‌లో అరుదైన ఓఆర్‌ఐఎఫ్ రిబ్ ఫిక్సేషన్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు మెడికవర్ కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృజన్ శుక్రవారం సాక్షితో తెలిపారు. నగరానికి చెందిన లింగమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఛాతీ భాగానికి బలమైన గాయాలతో పాటు ఎడమ వైపు పలు రిబ్స్ విరిగి డిస్‌లోకేట్ అయ్యాయి. దీంతో లింగమూర్తి శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటూ ఆక్సిజన్‌పై ఆధారపడ్డాడు. అనస్థీషియా వైద్యుడు వాసుతో కలిసి ఓఆర్‌ఐఎఫ్ శస్త్ర చికిత్సను నిర్వహించాం. నగరంలోనే తొలిసారిగా నిర్వహించిన ఓఆర్‌ఐఎఫ్ శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో పాటు రోగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు.

సమస్యల్లో డీజిల్ కాలనీ

- అధ్వానంగా మట్టి రోడ్డు
- రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం
- మలుపుల వద్ద పెరిగిన చెట్లు
- ఇబ్బంది పడుతున్న కార్మికులు, ప్రజలు



మలుపు వద్ద ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లు



రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

కాజీపేట రూరల్ : కాజీపేట 47వ డివిజన్‌లోని బాపూజీనగర్ బూడిదిగడ్డ శివారు రైల్వే డీజిల్‌కాలనీ శివారు ప్రాంతంలో రైల్వే కార్మికులు, ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. రైల్వే ఫిట్ లైన్ నుంచి బూడిదిగడ్డ వెనుక రైల్వే ప్రాంతం నుంచి ఎలక్ట్రిక్ లోకోషెడ్ సమీపం నుంచి కడిపికొండ బ్రిడ్జి కింది నుంచి ఇటు బాపూజీనగర్, అటు కాజీపేట రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గం అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు మట్టి కంకర రోడ్డు కావడంతో గుంతలు పడి విధులకు వెళ్లి వచ్చే రైల్వే కార్మికులు, బూడిదిగడ్డ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు వెంట రైల్వే ఫిట్‌లైన్, డీజిల్ షెడ్‌కు కార్మికులు విధులకు వెళ్లి వస్తుంటారు. అదే విధంగా ఈ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో రాత్రి, పగలు విధులకు వెళ్లి వచ్చే కార్మికులకు, ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ రోడ్డు మార్గంలో మలుపుల వద్ద చెట్లు ఏపుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడడం లేదు. దొంగలు పొదల మాటున ఉండి చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. రైల్వే అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాన్ని పక్కన ఏర్పాటు చేయాలని, కొత్త రోడ్డు వేయాలని, చెట్లను తొలగించాలని రైల్వే కార్మికులు, ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతు చేయాలి



బూడిదిగడ్డ వెనుక ఉన్న రైల్వే ఫిట్‌లైన్ మీదుగా డీజిల్‌కాలనీకి వెళ్లే రోడ్డు మార్గంలో మరమ్మతు చేయాలి. ఈ రోడ్డు మార్గం రాత్రి, పగలు రైల్వే కార్మికులకు విధులకు వెళ్లేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. – నాగేశ్వర్‌రావు, స్థానికుడు

మేయర్ ఆదేశాలు బేఖాతర్

- రాజాజీనగర్ వద్ద నాలాలో తొలగించని మట్టి కట్ట
- వర్షాకాలం వచ్చినా వీడని నిర్లక్ష్యం



రాజాజీనగర్ వద్ద నాలాలో తొలగించని మట్టి కట్ట

హన్మకొండ : బల్దియా మేయర్ గుండు సుధారాణి ఆదేశాలను కాంట్రాక్టర్, అధికారులు బేఖాతర్ చేశారు. హనుమకొండ రాజాజీనగర్ వద్ద నాలాపై బ్రిడ్జి నిర్మించి నెలలు గడుస్తున్నా నీటి మళ్లింపు కోసం వేసిన మట్టి కట్టను తొలగించలేదు. దీనిపై ఈ నెల 24న సాక్షిలో బ్రిడ్జి నిర్మాణం పూర్తయినా అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన మేయర్ గుండు సుధారాణి వరంగల్ మహానగర పాలక సంస్థ ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ రవికుమార్, ఇతర అధికారులతో కలిసి రాజాజీనగర్ వద్ద నిర్మించిన బ్రిడ్జిని, నాలాలో ఉన్న మట్టిని, పూడికను పరిశీలించారు. వర్షాకాలం వచ్చినా నాలాలో మట్టి కట్టను, పూడికను తొలగించకుండా వదిలేయడంపై కాంట్రాక్టర్‌లు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో తొలగించాలని ఆదేశించారు. మేయర్ సందర్శించి ఆదేశాలు జారీ చేసి ఆరు రోజులైనా ఎక్కడి మట్టి అక్కడ అలాగే ఉంది. కాంట్రాక్టర్‌లు అదే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండగా, అధికారులు బాధ్యతారాహిత్యంగా పట్టింపులేనట్లు ప్రవర్తిస్తుండడంతో పనులు ముందుకు సాగడం లేదు. నైరుతి రుతుపవనాలు ప్రవేశించి వర్షాలు కురుస్తున్న వీరు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు. వరద నీరు సులువుగా దిగువకు వెళ్లక బ్యాక్ వాటర్‌గా వెనుకకు నీరు నెట్టి వేయబడి నాలా ఉప్పొంగి కాలనీలు ముంపునకు గురవుతాయని ఈ ప్రాంత కాలనీ వాసులు మొత్తుకుంటున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్, బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, రాజాజీనగర్, క్రాంతినగర్, రాంనగర్, నందితారే నగర్, కిషన్‌పుర కాలనీల వాసులు డిమాండ్ చేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్ సభకు తరలిరండి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నయీంనగర్ : రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు స్వీకరించి శనివారం నగరానికి వస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఘనంగా స్వాగతం పలకడానికి, ఎమ్మార్పీఎస్ జాతీయ సభకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, రుద్రపోగు సురేష్ మాదిగ, ఎంఎస్‌పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి హనుమకొండ కాళోజీ కళాక్షేత్రం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయి సభ ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు సహకరించి సభలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ ఆఫీస్‌లో ఏడీకి వినతి



ఆర్‌జేడీ ఆఫీస్‌లో ఏడీ రంగయ్య నాయుడికి వినతిపత్రం ఇస్తున్న టీఎన్‌జీఓ బాధ్యులు

విద్యారణ్యపురి : మల్టీజోన్–1లోని జోన్ 1, 2, 4 లోని జిల్లాలోని పాఠశాల విద్యాశాఖలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎన్‌జీఓ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సెంట్రల్ ఫోరం సెక్రటరీ ఎండి.ఫకృద్దీన్ అహ్మద్, ఇతర బాధ్యులు కలిసి శుక్రవారం హనుమకొండలోని పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ కార్యాలయంలోని అసిస్టెంట్ డైరెక్టర్ రంగయ్యానాయుడికి, సూపరింటెండెంట్ శేషులకుమార్‌లకు విన్నవించి వినతిపత్రం సమర్పించారు. వివిధ జిలాల్లో విద్యాశాఖాధికారి కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కల్పించాల్సిన సీనియర్ అసిస్టెంట్, సూపరింటెండెంట్ పదోన్నతుల కల్పనలో జాప్యం జరుగుతుందని విన్నవించారు. జోన్–1 పరిధిలో ములుగు డీఈఓ కార్యాలయంలోని ఒకే ఒక్క సూపరింటెండెంట్ పనిచేస్తూ ఆయన 2021లో మరణించారు. అప్పటి నుంచి ఈ పోస్టును కోర్టు కేసు కారణం అని చెప్పి ఇప్పటివరకు భర్తీ చేయటం లేదన్నారు. జోన్–2 పరిధిలో అదిలాబాద్ డీఈఓ కార్యాలయంలో ఈ ఏడాది మార్చి 1 నుంచి వెకెన్సీగా ఉన్న సూపరింటెండెంట్ పోస్టును భర్తీచేయాలని కోరారు. జోన్–4లో భద్రాద్రికొత్తగూడెం డీఈఓ ఆఫీస్‌లో ఒక సీనియర్ అసిస్టెంట్ రివర్ట్ చేశారు. ఆ పోస్టులో వెంటనే పదోన్నతి ద్వారా భర్తీ చేయాలన్నారు. అలాగే ఆర్‌జేడీ కార్యాలయంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీఎన్‌జీఓ స్కూల్ ఎడ్యుకేషన్ సెంట్రల్ ఫోరం ట్రెజరర్ పవన్‌బాబు, ఉపాధ్యక్షుడు ఆర్ అశోక్, ప్రచార కార్యదర్శి దిలీప్‌కుమార్ యాదవ్, హనుమకొండ జిల్లాలోని సీనియర్ అసిస్టెంట్ ఎండీ.గౌసుద్దీన్ జూనియర్ అసిస్టెంట్ గౌతమ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దుకాణాదారులకు జరిమానా

న్యూశాయంపేట : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న రెండు దుకాణాల యజమానులకు జరిమానా విధించినట్లు జీడబ్ల్యూఎంసీ ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని 22వ డివిజన్ పోచమ్మమైదాన్ సీకేఎం కళాశాల మార్గంలో తనిఖీలు నిర్వహించిన బల్దియా అధికారులు రెండు దుకాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు గుర్తించి వారికి రూ.1500 జరిమానా విధించినట్లు తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ని నిషేధించి దుకాణాదారులు, వ్యాపారులు వారి వద్దకు వచ్చే ప్రజలకు క్లాత్ బ్యాగ్స్ తెచ్చుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు.

'బడిబాట'కు అపూర్వ స్పందన

ఖిలా వరంగల్: మధ్యకోట మైనారిటీ కాలనీలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బడి బాట కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ హాజరై ఇంటింటికి వెళ్లి తమ పిల్లలు, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యత వివరించి పాఠశాలలో చేర్పించాలని కోరగా స్థానిక తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను ఉపాధ్యాయుల వద్ద నమోదు చేసుకున్నారు.

హోర్డింగ్ ఎక్కిన యువకుడు

నయీంనగర్ : ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని శుక్రవారం 52వ డివిజన్ రాంనగర్‌కు చెందిన పాషా అనే యువకుడు హనుమకొండ పెట్రోల్‌పంప్ జంక్షన్‌లో హోర్డింగ్ ఎక్కాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు డివిజన్ నాయకులు ఇల్లు విషయంలో భరోసా కల్పించడంతో హోర్డింగ్ దిగి వెళ్లిపోయాడు. ఇందిరమ్మ ఇల్లు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేశానని, అధికారులు ఇంకాస్త వేచి చూడాలని చెప్పడంతో నిరాశ చెంది హోర్డింగ్ ఎక్కినట్టు పాషా తెలిపాడు.

కుట్టుమిషన్ అందజేత

ఖిలా వరంగల్ : వరంగల్‌లోని కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో హెల్పింగ్ హార్ట్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొగ్గారపు రామకృష్ణ ఆధ్వర్యంలో నెదర్లాండ్స్‌కు చెందిన ఎన్‌ఆర్‌ఐ నేమాని వెంకట శివరామకృష్ణ సహకారంతో శుక్రవారం నిరుపేద మహిళ గోడ శ్వేతకు కుట్టు మిషన్ అందజేశారు.

మురుగు కాల్వలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

మడికొండ : మురుగు కాల్వలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మడికొండలో చోటు చేసుకుంది. స్థానిక సీఐ కిషన్ కథనం ప్రకారం.. కాజీపేట మండలం మడికొండలోని వినాయక నగర్ కాలనీలోని మురుగు కాల్వలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సీఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వయస్సు సుమారు (35)గా ఎత్తు 53 చామనఛాయ రంగు కలిగి, గొంతు వద్ద హనుమాన్ బొట్టు పెట్టుకున్న ట్లు తెలిపారు. బూడిద రంగు టీ షర్టు, నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

ఉద్యోగ విరమణ తప్పదు

కేయూ క్యాంపస్ : ప్రభుత్వ రంగసంస్థల్లో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి అన్నారు. కాలేజీలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన ఎండి.షుకూర్ ఈనెల 31న ఉద్యోగం విరమణ సందర్భంగా శుక్రవారం షుకూర్ ఉద్యోగిగా అలాగే కేయూ క్లాస్ ఫోర్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్ట్స్ అండ్ సైన్స్‌కాలేజి బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి సుశీల్, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట రూరల్ : కడిపికొండ బ్రిడ్జి కింద రైల్వే టీఆర్‌డీ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం పదవీ విరమణ పొందిన రైల్వే సీనియర్ టెక్నీషియన్‌గా పని చేసిన బొల్లె రాజన్‌బాబు 40 ఏళ్లుగా రైల్వేలో సేవలందించి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా రైల్వే సంఘాల నాయకులు, తోటి స్టాఫ్ వారు రాజన్‌బాబు దంపతులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా దర్గా కాజీపేట జాగీర్ కో ఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ సెక్రటరీ జి.భూపాల్‌రెడ్డి కూడా పదవీ విరమమణ పొందారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి దంపతులను స్థానిక నాయకులు, దర్గా సొసైటీ సిబ్బంది వారు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

నెట్‌బాల్ క్రీడలో రాణిస్తున్న దర్శన్

హన్మకొండ : నెట్‌బాల్ క్రీడలో నయీంనగర్‌కు చెందిన మారపాక దర్శన్ రాణిస్తున్నాడు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ నెల 24 నుంచి 28 వరకు 31వ సబ్ జూనియర్ నెట్‌బాల్ నేషనల్ చాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు అత్యుత్తమ ప్రదర్శ న కనబరిచి తృతీయ స్థానంలో నిలిచింది. దర్శన్ తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించి అత్యుత్త మ ప్రదర్శన కనబరిచి రాష్ట్రజట్టు తృతీయ కోచ్ సూర్యారావు శిక్షణలో దర్శన్ మూడేళ్లుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అనే క పతకాలు సాధించడంలో తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషించాడు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- ఏసీపీ నందిరాంనాయక్
- నకిలీ విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు
- పోలీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో దాడులు



వరంగల్ స్టేషన్ రోడ్డులో విత్తన షాపులో తనిఖీ చేస్తున్న ఏసీపీ, అధికారులు



విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న వ్యవసాయ జిల్లా అధికారి అనురాధ

రామన్నపేట/ఖిలావరంగల్ : రైతులకు నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ నందిరాంనాయక్ షాపుల యజమానులను హెచ్చరించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాలతో విత్తన షాపులపై టాస్క్‌ఫోర్స్ బృందం ప్రత్యేక దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ స్టేషన్ రోడ్డులోని విత్తన షాపులపై వ్యవసాయ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం సైతం నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వరంగల్ స్టేషన్ రోడ్డులోని విత్తన షాపులపై టాస్క్‌ఫోర్స్ బృందం నిఘా పెట్టింది. శుక్రవారం మధ్యాహ్నం స్టేషన్ రోడ్డులోని విత్తన షాపులపై డీఏఓ అనురాధతో పాటు వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్, ఇంతేజార్ గంజ్ ఇన్‌స్పెక్టర్ షుకూర్, ఎస్సై చాంద్‌పాషా, వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్, టెక్నికల్ వ్యవసాయ అధికారి సాగరిక, ఏఈఓ వంశీకృష్ణ హాజరై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విత్తన షాపుల్లో నిల్వల రిజిస్టార్‌ను పరిశీలించారు. విత్తన నిల్వలు, విత్తనాల లేబుల్, ట్యాగ్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యమైన విత్తనాల మాత్రమే రైతులకు విక్రయించాలని స్పష్టంగా ఆదేశించారు. వ్యవసాయ అధికారులు, ఇంతేజార్ గంజ్ పోలీసులతో కలిసి అయన వరంగల్ స్టేషన్‌రోడ్డులోని పలు విత్తనాలు, ఎరువుల షాపులను తనిఖీ చేసి విత్తన ప్యాకెట్లు, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు, లూజ్ విత్తనాలు అమ్మిన, సరైన కంపెనీకి సంబంధించిన లోగోలు లేని విత్తనాల ప్యాకెట్లు అమ్మినా, ఎక్కువ ధరకు విక్రయించినా చట్టరీత్యా చర్యలు విత్తనాలను, ఎరువు మందులను అమ్మిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు యజమానులకు తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే రైతులు వెంటనే పోలీస్, వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

దొంగ అరెస్ట్



దొంగను అరెస్టు చూపుతున్న పోలీసులు

రామన్నపేట : మద్యానికి బానిసై స్నేహితుడి మెడలోని బంగారం చైనునే దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. రామన్నపేట చెందిన రౌడీషీటర్ పానుగంటి సురేష్ మద్యానికి బానిసై ఈనెల 18న అతని స్నేహితుడైన మేరుగు సంతోష్‌కుమార్ మెడలో నుంచి దాదాపు 17 గ్రాముల బంగారు చైన్‌ను దొంగిలించినట్లు తెలిపారు. దానిని రామన్నపేటకు చెందిన గొర్రె కార్తీక్ సహాయంతో అమ్మి జల్సాలు చేద్దామని శుక్రవారం పిన్నవారి వీధిలో విక్రయిస్తున్న క్రమంలో మట్టెవాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి 16.490 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్లు విజయ్‌కాంత్, రాజేందర్, హోంగార్డు నాగేశ్వర్‌రావులను సీఐ అభినందించారు.

చిరువ్యాపారుల జీవితాలతో ఆటలొద్దు

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్
- నేడు ఏకశిలపార్కు వద్ద ధర్నా



మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

హన్మకొండ చౌరస్తా: చిరువ్యాపారుల హక్కుల సాధన కోసం అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తానని బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ చౌరస్తాలో కూరగాయలు, బట్టలు అమ్ముకునే చిరువ్యాపారుల దుకాణాలను అధికారులు తొలగించిన నేపథ్యంలో.. శుక్రవారం క్షేత్రస్థాయిలో బాధితులతో ఆయన మాట్లాడారు. న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి చిరువ్యాపారులకు పరిహారం చెల్లించి, చౌరస్తాలోని అడ్డాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా డిప్యూటీ మేయర్ రిజ్వాన్‌షమీమ్ చిరువ్యాపారులతో కలిసి స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి చిరువ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. బీఆర్‌ఎస్‌కు ఏఐటీయూసీ నాయకులు మద్దతుగా నిలిచారు. బీఆర్‌ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పులి రజనీకాంత్ కార్పొరేటర్లు లోహిత రాజు, సోదా కిరణ్, చెన్నం మధు, సంపు నర్సింగ్ బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ కంజర్ల మనోజ్, బొల్లెపెల్లి పున్నంచందర్, ఖలీల్ నాయకులు పేర్ల మనోహర్, జోరిక రమేశ్, మేకల బాబురావు, సారంగపాణి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సారంగపాణి పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితులు?

హసన్‌పర్తి : పరకాల మాజీ కౌన్సిలర్ దశరథంపై హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నింది తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న ట్లు సమాచారం. తనపై పరకాలకు చెందిన సందీప్‌తో పాటు రఫీక్ లు హత్య చేయడానికి య త్నించగా తాను తప్పించుకున్నట్లు బాధితు డు దశరథం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు రంగంలోకి దిగారు. ఈ మేరకు నిందితులను అదుపులోకి తీసుకున్న ట్లు సమాచారం. వ్యక్తిగత కక్షతోనే తాము దాడి చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిసింది.

పాఠశాలల్లో మార్పుపై దృష్టిసారించాలి



మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

విద్యారణ్యపురి: హెచ్‌ఎంలు పాఠశాలల్లో మార్పుపై దృష్టిసారించాలని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణరెడ్డి సూచించారు. తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో వరంగల్ జిల్లా హెచ్ంఎలకు ఐదురోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శుక్రవారం ముగిసింది. ముగింపు సమావేశంలో సత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేలా కృషి చేయాలన్నారు. డీఈఓ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచే దిశగా బడిబాట కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సుజన్‌తేజ, రిసోర్స్ పర్సన్లు డాక్టర్ శ్రీనివాస్, రవీందర్, మోహన్‌రావు, మహేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రిసోర్స్ పర్సన్లను సన్మానించారు.

జనార్దన్ సేవలు స్ఫూర్తిదాయకం : సీపీ



జనార్దన్‌ను సన్మానిస్తున్న సీపీ సన్‌ప్రీత్‌సింగ్

హసన్‌పర్తి : క్రైం డీసీపీగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన బి.జనార్దన్ సేవలు నేటి తరం అధికారులకు స్ఫూర్తిదాయకమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్‌శాఖలో ఎస్సైగా చేరి వివిధ హోదాల్లో పనిచేసిన జనార్దన్ పదవీ విరమణ పొందుతున్న ఆయనను సీపీ శుక్రవారం ఘనంగా సన్మానించారు. కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ నేటి తరం అధికారులు జనార్దన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.